Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 9 ] AMARAVATI, MONDAY, 22nd NOVEMBER , 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd November, 2021.

## L. A. Bill No. 9 of 2021

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PANCHAYAT RAJ ACT, 1994.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Panchayat Raj (Amendment) Act, 2021. Short title and commencement.

(2) Sections 2,3,4,10,11,12 and 13 shall be deemed to have come into force with effect on and from the 3rd August, 2021 and remaining sections shall come in to force at once.

**2.** In the Andhra Pradesh Panchayat Raj Act, 1994 (hereinafter referred to as the principal Act), in section 2, after clause (16) the following shall be inserted, namely,- Amendment of section 2. Act No. 13 of 1994.

"(16-A) Grama Kantam, Grama natham, Abadi, Village site or any other name in local parlance having same meaning, means the land set apart in a Village for dwelling and incidental purpose;".

**Explanation:-** A Village can have one or more than one Grama Kantam.

**3.** In the principal Act, in section 58, in sub-section (1), after the words "Cart Stands," the words "vacant and unoccupied land of Grama Kantam" shall be inserted. Amendment of section 58.

Insertion of new section 58-A.

**4.** In the Principal Act, after section 58, the following new section shall be inserted, namely,-

Certificate of ownership for all the owners of Grama Kantam area.

"58- A. (1) Government shall cause to survey and prepare a map of Grama Kantam area of the Gram Panchayat in the manner prescribed in the Andhra Pradesh Survey and Boundaries Act, 1923 (Act No.VIII of 1923) as amended from time to time.

Act No. 26 of 1971.

(2) Government shall cause to prepare a Record of Rights and issue Certificate of Ownership for the owners of Grama Kantam area in the Grama Panchayat in the manner prescribed in the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books Act, 1971 as amended from time to time.

Amendment of section 148.

**5.** In the. Principal Act, in Section 148,-

(i) In the proviso to sub-section (2), for the words "the Vice-President" the word "Vice-Presidents" and for the word "Vice-President", the word "Vice-Presidents" shall be substituted.

(ii) in sub-section (3), in clause (ii), in the provisos and the explanation there under to sub-clause (b), for the word "Vice-President", wherever it occurs, the word "Vice-Presidents" shall be substituted.

Amendment of section 153.

**6.** In the Principal Act, in Section 153,-

(i) in the marginal heading, for the word " Vice-President", the word "Vice-Presidents" shall be substituted.

(ii) in sub-section (1), for the words "one Vice-President", the words "two Vice-Presidents", for the words "Vice-President is", the words "Vice- Presidents are", and for the words "the Vice-President", the word "Vice- Presidents" shall be substituted.

(iii) in sub-section (3) and in the proviso there under, for the word " Vice-President", occurring at three places, the word "Vice-Presidents" shall be substituted and in the proviso for the words "Vice-President is", the words "Vice-Presidents are" shall be substituted.

Amendment of section 156.

7. In the Principal Act, in Section 156, in the sub-sections (1) and (2) for the words "Vice-President" the word "Vice-Presidents" shall be substituted.

Amendment of section 165.

8. In the Principal Act in, Section 165,-

(i) in the marginal heading, for the word " Vice-President", the word "Vice-Presidents" shall be substituted.

(ii) In sub section (3) for the word "Vice President" the words "one of the Vice-Presidents" shall be substituted.

(iii) in sub sections (4) for the word "Vice President" the words "one of the Vice-Presidents" shall be substituted and after the words "functions of the President", the words "as directed by the District Collector" shall be inserted.

(iv) in sub sections 5, for the word "Vice President" the words "one of the Vice-Presidents as directed by the District Collector" shall be substituted at the end.

(v) in sub sections (6), for the words "the Vice-President has been", the words "Vice-Presidents have been" shall be substituted and for the word " Vice-President", the word "Vice-Presidents" shall be substituted.

**9.** In the Principal Act, in Section 170, in sub-section (1), for the word "Vice-President", the word "Vice-Presidents" shall be substituted. Amendment of section 170.

**10.** In the Principal Act, In section 181,- Amendment of section 181.

(i) in the marginal heading, for the word "Vice-Chairperson", the word "Vice-Chairpersons" shall be substituted.

(ii) in sub-section (1),-

(a) for the words "one Vice-Chairperson", the words "two Vice-Chairpersons" shall be substituted;

(b) for the words "Vice-Chairperson is", the words "Vice-Chairpersons are" shall be substituted;

(c) for the word "Vice-Chairperson", the word "Vice-Chairpersons" shall be substituted.

(iii) in sub-section (4) along with the proviso thereunder, for the word "Vice-Chairperson", wherever it occurs, the word "Vice-Chairpersons" shall be substituted and in the proviso thereunder, for the word "is" occurring after the word Vice-Chairperson", the word "are" shall be substituted.

**11.** In the Principal Act, in section 187, in sub-section (3), for the words "The Vice-Chairperson", the words "One of the Vice- Chairpersons" shall be substituted and after the words "Standing Committee for Agriculture", the words "and the Other Vice- Chairperson shall be ex-officio member and Chairperson of the Standing Committee for Social Welfare" shall be inserted. Amendment of section 187.

**12.** In the Principal Act, in section 188, in sub-section (1), after clause (v), the following clause shall be added, namely, - Amendment of section 188.

"(vi) Chairpersons of the Corporations of Backward Classes, Scheduled Castes, Scheduled Tribes, Minorities and other castes who are registered voters in the District:".

Amendment of section 193.

**13.** In the Principal Act, in section 193,-

(i) in the marginal heading, for the word "Vice-Chairperson", the word "Vice-Chairpersons" shall be substituted.

(ii) in sub-section (2), for the words "The Vice-Chairperson", the words "The Vice-Chairpersons" shall be substituted.

(iii) in sub-section (3), for the words "the Vice-Chairperson", the words "one of the Vice-Chairpersons" shall be substituted and after the words "functions of the Chairperson", the words "as directed by the Government" shall be inserted.

(iv) in sub-section (4), for the words "the Vice-Chairperson", the words "one of the Vice-Chairpersons as directed by the Government" shall be substituted..

Amendment of section 250.

**14.** In the Principal Act, in section 250, in sub-section (1), in clause (ii), for the word " Vice-President", the word "Vice-Presidents" and for the word "Vice-Chairperson", the word "Vice-Chairpersons" shall be substituted.

Amendment of section 250-A.

**15.** In the Principal Act, in section 250-A, in sub-section (2), for the word "Vice-President", the word "Vice-Presidents" and for the word "Vice-Chairperson", the word "Vice-Chairpersons" shall be substituted.

Amendment of section 260.

**16.** In the Principal Act, in Section 260, in the proviso to sub-section (6) there under, for the word "Vice-President", the word "Vice-Presidents" and for the word "Vice-Chairperson", the word "Vice-Chairpersons" shall be substituted.

Repeal and savings of Ordinance No. 9 of 2021.

**17.** (1) The Andhra Pradesh Panchayat Raj (Amendment) Ordinance, 2021 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The State Government have launched prestigious programme "YSR Jagananna Shaswata Bhu Hakku Mariyu Bhu Raksha Pathakam" on 21.12.2020 to resurvey all agricultural lands, village sites in Gram Panchayats and also urban lands.

The Scheme of "YSR Jagananna Shaswata Bhu Hakku mariyu Bhu Raksha Pathakam" is meant to deliver the following in a transparent matter to the farmers/owners related to their land :

a. Land Parcel Map

b. Land Title Card

c. Boundary Stones

d. New Digital Revenue & Survey Record

e. Integrated Services'Delivery of Survey,

f. Registration and Revenue at Village Secretariat.

Under the scheme YSR Jagananna Shaswata Bhu Hakku mariyu Bhu Raksha Pathakam total areas 1.26 Lakh Sq. KMs is Covered in all Agriculture Land, Habitation and Urban Areas. Total 17,460 Villages are covered (Phase-I 5,000 | Phase-II 6,500 | Phase-III 5,500). Total 47,861 Habitations are covered. In Urban Local Bodies about total 3345.93 Sq Kms of area consisting of 10 lakhs open plots, 40 lakhs assessments and Population of 1.5 crores. Total 90 Lakhs Pattadars covered in an extent of 2.26 Crores Acres under this Scheme.

Government of India has also introduced a new Scheme "SVAMITVA" with an aim to provide an integrated property validation solution for Rural India. Under this Scheme, the demarcation of abadi areas (the abadi area includes inhabitant land, inhabited areas contiguous to Abadi and wadis/ basties in rural areas) would be done using Drone Surveying technology, with the collaborative efforts of the Ministry of Panchayati Raj, State Panchayati Raj Department, State Revenue Departments and Survey of India.

Under the Scheme "SVAMITVA", Rural inhabited (Abadi) area would be mapped by Survey of India in collaboration with State Revenue Department to generate revenue maps to confer ownership property rights. Based on these maps or data, property cards would be issued to the rural household owners in Abadi area. This will streamline properties of households in rural areas and confer ownership and reduce property related disputes and legal cases. This will facilitate the collection of house taxes and determination of property tax.

The 73rd Constitutional Amendment Act provided the Constitutional status to the Panchayati Raj Institutions in India through insertion of Article 246 to Part IX of Indian Constitution. The Act was enforced upon all the State Government through Constitutional Amendment that all states should

amend their Panchayat Acts in conformity with the Constitutional provisions.

Under clause (b) of Article 243 G, the implementation of schemes for economic development and social justice as may be entrusted to them including those in relation to the matters listed in the Eleventh Schedule.

Accordingly, the State of Andhra Pradesh in the year 1994 has enacted the Andhra Pradesh Panchayat Raj Act, 1994. The Act provides for creation of three tier system of PRIs i.e. Gram Panchayat at the Village level, Mandal Praja Parishad at the intermediate level and Zilla Praja Parishads at the District level with required powers and functions contained in Schedule XI to the Constitution of India. Panchayats are responsible for preparation of plans and their execution for economic development and social justice related to 29 subjects.

The total Rural population of the State of Andhra Pradesh is 3.52 Crores. Out of the total Rural population of the State, 67.43 lakhs belongs to Scheduled Castes, 24.07 lakhs belongs to Scheduled Tribes and Out of the total Rural voters of 2.77 Crores, 1.33 Crores voters belongs to Backward Classes (BCs representation is 48.13%). There are around 145 sub-castes in the Backward Classes Community in the State. As per provisions of the Constitution of India, reservations are provided to the Scheduled castes and Scheduled Tribes based on their proportionate population. Regarding Backward Classes the State Government provided 34% of reservations under APPR Act, 1994.

For better representation of the issues of the weaker sections of rural areas in the General Body meetings of the Zilla Praja Parishads, it is felt appropriate to make Chairpersons of the Welfare Corporations of Backward Classes, Scheduled Castes, Schedule Tribes, Minorities and other castes who are registered voters in the District as permanent invitees to the meetings of ZPPs. The Chairpersons of the Corporation as permanent invitees can bring the issues that are being faced by the weaker sections to the notice of the Zilla Praja Parishads and find welfare measures that can be taken up to uplift the living standards of the weaker sections in Rural Areas.

And further, in order to improve the administration and efficiency of Panchayat Raj system in the State and to impart more responsibility

and accountability in Ziila Praja Parishads, it is felt that the existing A.P. Panchayat Raj Act, 1994 shall be more strengthened by making certain amendments suitably to the existing provision of the Act.

The Chairperson, ZPP and the existing Vice-Chairperson may not have time to discharge certain delegated and statutory functions effectively in a time bound manner. In addition to the Chairperson and the existing Vice-Chairperson, if one more post of the Vice-Chairperson is created, some of the functions can be delegated to the two vice-chairpersons, out of the functions delegated to Zilla Praja Parishad under 73rd Constitutional amendment and also statutory functions can be discharged by the

Zilla Praja Parishad effectively.

In view of the present existing work load on the Chairperson and the Vice-Chairperson of Zilla Praja Parishads, it is proposed for creation of Second Vice-Chairperson post in the Zilla Praja Parishads for effective supervision of the functions devolved as per 73rd Constitutional Amendment and also to discharge statutory duties as per Andhra Pradesh Panchayat Raj Act, 1994.

Accordingly, Government have taken a decision to amend the Andhra Pradesh Panchayat Raj Act, 1994 to achieve the objects as proposed above.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Panchayat Raj (Amendment) Ordinance, 2021 (A.P. Ordinance No.9 of 2021) was promulgated by the Governor on the 2nd August, 2021 which has been published in the Andhra Pradesh Gazette, on 3rd August 2021 (A.P. Ordinance No.9 of 2021).

Now the Government desires to create one more post of the Vice- President to Mandal Praja Parishad on the similar lines of the Ordinance as the President, MPP and the existing Vice-President may not have time to discharge certain delegated and statutory functions effectively in a time bound manner. In addition to the President and the existing Vice President, if one more post of the Vice-President is created, some of the functions can be delegated to the two vice-Presidents, out of the functions delegated to Mandal Praja Parishad under 73rd Constitutional amendment and also statutory functions can be discharged by the Mandal Praja Parishad effectively.

Accordingly, now the Government have taken a decision to make some modifications to the Bill which replaces A.P. Ordinance No.9 of 2021 to achieve above objective.

The Bill seeks to replace the said Ordinance with modifications and to give effect to the above decision.

**P. RAMACHANDRA REDDY,**
MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL
DEVELOPMENT, MINES & GEOLOGY).

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2021 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**P. RAMACHANDRA REDDY,**
MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL
DEVELOPMENT, MINES & GEOLOGY).

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు
## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
## 2021, నవంబరు నెల, 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.

# 2021లోని 9వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము, 1994ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) పరిచ్ఛేదములు 2,3,4,10,11,12 మరియు 13, ఆగష్టు 3, 2021వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను మరియు మిగిలిన పరిచ్ఛేదములు వెంటనే అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము, 1994 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (16) తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1994లో 13వ చట్టము.

"(16-ఎ) గ్రామకంతము, గ్రామనాథము, అబడి, గ్రామస్థలము లేదా స్థానిక పరిభాషలో ఏదేని ఇతర పేరుతో అదే అర్థమును కలిగివున్న అనగా నివాస మరియు ఆకస్మిక అవసరాల నిమిత్తము గ్రామంలో వేరుగా ఉంచబడిన భూమి అని అర్థము.".

**విశదీకరణ :-** ఒక గ్రామము ఒకటి లేదా ఒకటి కంటే ఎక్కువ గ్రామకంతమును కలిగి ఉండవచ్చును.

3. ప్రధాన చట్టములోని 58వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో "కార్ట్‌స్టాండ్స్," అను పదముల తరువాత "గ్రామకంతమునకు చెందిన ఖాళీ మరియు స్వాధీనములో లేని భూమి" అను పదములను చొప్పించవలెను. 58వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టములోని 58వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది క్రొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,- 58-ఏ అను క్రొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

గ్రామకంత ప్రాంతమునకు చెందిన యజమానులందరికి యాజమాన్య ధ్రువ పత్రము.

"58-ఏ. (1) ఆయా సమయములందు సవరించబడిన ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923 (1923లోని VIIIవ చట్టము) నందు విహితపరచబడిన రీతిలో ప్రభుత్వము గ్రామ పంచాయతీకి చెందిన గ్రామకంత ప్రాంతమును సర్వే చేయించి మరియు ఒక మ్యాపును తయారు చేయించవలెను.

1971లోని 26వ చట్టము.

(2) ఆయా సమయములందు సవరించబడిన ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్‌బుక్కుల చట్టము, 1971లో విహితపరచబడిన రీతిలో ప్రభుత్వము ఒక హక్కుల రికార్డును తయారుచేయించవలెను మరియు గ్రామ పంచాయతీలోని గ్రామకంఠ ప్రాంత భూ యజమానులందరికి యాజమాన్య ధ్రువపత్రమును జారీ చేయవలెను.".

148వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టపు 148వ పరిచ్ఛేదములో,-

(i) ఉప-పరిచ్ఛేదము (2)లోని వినాయింపులో "వైస్-ప్రెసిడెంట్" అను పదములకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు" అను పదమును మరియు "వైస్-ప్రెసిడెంట్" అను పదమునకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు" అను పదమును ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (3)లోని ఖండము (ii)లో ఉప-ఖండము (బి) దాని క్రింద గల వినాయింపులు మరియు విశదీకరణలోని "వైస్-ప్రెసిడెంట్" అను పదమునకు బదులుగా, అది ఎక్కడ వచ్చిననూ "వైస్-ప్రెసిడెంట్లు" అను పదమును ఉంచవలెను.

153వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టపు, 153వ పరిచ్ఛేదములో,-

(i) మార్జినల్ శీర్షికలో "వైస్-ప్రెసిడెంట్" అను పదమునకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు" అను పదమును ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (1)లో "ఒక వైస్-ప్రెసిడెంట్" అను పదములకు బదులుగా "ఇద్దరు వైస్-ప్రెసిడెంట్లు" అను పదములు, "వైస్-ప్రెసిడెంట్ ఉన్నాడు" అను పదములకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు ఉన్నారు" అను పదములు మరియు "వైస్-ప్రెసిడెంట్" అను పదములకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు" అను పదమును ఉంచవలెను.

(iii) ఉప-పరిచ్ఛేదము (3)లో మరియు దాని క్రిందగల వినాయింపులో "వైస్-ప్రెసిడెంట్" అను పదమునకు బదులుగా మూడు ప్రదేశములలో వచ్చు "వైస్-ప్రెసిడెంట్లు" అను పదమును ఉంచవలెను మరియు వినాయింపులో "వైస్-ప్రెసిడెంట్ ఉన్నాడు" అను పదములకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు ఉన్నారు" అను పదములను ఉంచవలెను.

156వ పరిచ్ఛేదమునకు సవరణ.

7. ప్రధాన చట్టపు, 156వ పరిచ్ఛేదములోని, ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2)లో "వైస్-ప్రెసిడెంట్" అను పదములకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు" అను పదమును ఉంచవలెను.

165వ పరిచ్ఛేదమునకు సవరణ.

8. ప్రధాన చట్టపు, 165వ పరిచ్ఛేదములో,-

(i) మార్జినల్ శీర్షికలో "వైస్-ప్రెసిడెంట్" అను పదమునకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు" అను పదమును ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (3)లో "వైస్-ప్రెసిడెంట్" అను పదమునకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లలో ఒకరు" అను పదములను ఉంచవలెను.

(iii) ఉప-పరిచ్ఛేదము (4)లో "వైస్-ప్రెసిడెంట్" అను పదమునకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లలో ఒకరు" అను పదములను ఉంచవలెను మరియు "ప్రెసిడెంట్ యొక్క కృత్యములు" అను పదముల తరువాత "జిల్లా కలెక్టరుచే ఆదేశించబడిన విధముగా" అను పదములను చొప్పించవలెను.

(iv) ఉప-పరిచ్ఛేదము (5)లో "వైస్-ప్రెసిడెంట్" అను పదమునకు బదులుగా "జిల్లా కలెక్టరుచే ఆదేశించబడిన విధముగా వైస్-ప్రెసిడెంట్లలో ఒకరు" అను పదములను చివరన ఉంచవలెను.

(v) ఉప-పరిచ్ఛేదము (6)లో "వైస్-ప్రెసిడెంట్ ఉండియున్నాడు" అను పదములకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు ఉండియున్నారు" అను పదములను ఉంచవలెను మరియు "వైస్-ప్రెసిడెంట్" అను పదమునకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు" అను పదమును ఉంచవలెను.

9. ప్రధాన చట్టపు, 170వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)లో "వైస్-ప్రెసిడెంట్" అను పదమునకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు" అను పదమును ఉంచవలెను. 170వ పరిచ్ఛేదమునకు సవరణ.

10. ప్రధాన చట్టములోని 181వ పరిచ్ఛేదములో,- 181వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) మార్జినల్ శీర్షికలో, "వైస్-ఛైర్‌పర్సన్" అను పదమునకు బదులుగా "వైస్-ఛైర్‌పర్సన్లు" అను పదమును ఉంచవలెను;

(ii) ఉప-పరిచ్ఛేదము (1)లో,-

(ఎ) "ఒక వైస్-ఛైర్‌పర్సన్" అను పదములకు బదులుగా "ఇద్దరు వైస్-ఛైర్‌పర్సన్లు" అను పదములను ఉంచవలెను;

(బి) "వైస్-ఛైర్‌పర్సన్" అను పదములకు బదులుగా, "వైస్-ఛైర్‌పర్సన్లు" అను పదములను ఉంచవలెను;

(సి) "వైస్-ఛైర్‌పర్సన్" అను పదమునకు బదులుగా, "వైస్-ఛైర్‌పర్సన్లు" అను పదమును ఉంచవలెను;

(iii) ఉప-పరిచ్ఛేదము (4)లో దాని క్రిందనున్న వినాయింపుతో పాటుగా, "వైస్-ఛైర్‌పర్సన్" అను పదము ఎక్కడ వచ్చినను దానికి బదులుగా "వైస్-ఛైర్‌పర్సన్లు" అను పదమును ఉంచవలెను మరియు దాని క్రిందనున్న వినాయింపులో వైస్-ఛైర్‌పర్సన్ అను పదము తరువాత వచ్చు "ఉన్నాడు" అను పదమునకు బదులుగా "ఉన్నారు" అను పదమును ఉంచవలెను.

11. ప్రధాన చట్టపు 187వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (3)లో, "వైస్-ఛైర్‌పర్సన్" అను పదములకు బదులుగా "వైస్-ఛైర్‌పర్సన్లలోని ఒకరు" అను పదములను ఉంచవలెను మరియు "వ్యవసాయమునకైన స్థాయీ సంఘము" అను పదముల తరువాత "మరియు మరొక వైస్-ఛైర్‌పర్సను సాంఘిక సంక్షేమమునకైన స్థాయీ సంఘము యొక్క పదవిరీత్యా సభ్యుడు మరియు ఛైర్‌పర్సన్‌గా ఉండును" అను పదములను చొప్పించవలెను. 187వ పరిచ్ఛేదమునకు సవరణ.

12. ప్రధాన చట్టపు 188వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)లో, ఖండము (v) తరువాత, ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా,- 188వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(vi) జిల్లాలోని రిజిస్ట్రీకృత ఓటర్లు అయినటువంటి, వెనుకబడిన తరగతులు, అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు, అల్ప సంఖ్యాక వర్గములు మరియు ఇతర కులముల కార్పొరేషన్ల యొక్క ఛైర్‌పర్సన్లు:"

193వ పరిచ్ఛేదమునకు సవరణ.

13. ప్రధాన చట్టములోని 193వ పరిచ్ఛేదములో,-

(i) మార్జినల్ శీర్షికలో, "వైస్-ఛైర్‌పర్సన్" అను పదమునకు బదులుగా "వైస్-ఛైర్‌పర్సన్లు" అను పదమును ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (2)లో, "వైస్-ఛైర్‌పర్సన్" అను పదములకు బదులుగా "వైస్-ఛైర్‌పర్సన్లు" అను పదములను ఉంచవలెను.

(iii) ఉప-పరిచ్ఛేదము (3)లో "వైస్-ఛైర్‌పర్సన్" అను పదములకు బదులుగా "వైస్-ఛైర్‌పర్సన్లలోని ఒకరు" అను పదములను ఉంచవలెను మరియు "ఛైర్‌పర్సన్ యొక్క కృత్యములు" అను పదముల తరువాత, "ప్రభుత్వముచే ఆదేశించబడినట్లుగా" అను పదములను చొప్పించవలెను.

(iv) ఉప-పరిచ్ఛేదము (4)లో, "వైస్-ఛైర్‌పర్సన్" అను పదములకు బదులుగా "ప్రభుత్వముచే ఆదేశించబడినట్లుగా వైస్-ఛైర్‌పర్సన్లలోని ఒకరు" అను పదములను ఉంచవలెను.

250వ పరిచ్ఛేదమునకు సవరణ.

14. ప్రధాన చట్టపు, 250వ పరిచ్ఛేదములో ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (ii)లో "వైస్-ప్రెసిడెంట్" అను పదమునకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు" అను పదమును మరియు "వైస్-ఛైర్‌పర్సన్" అను పదమునకు బదులుగా "వైస్-ఛైర్‌పర్సన్లు" అను పదమును ఉంచవలెను.

250-ఏ పరిచ్ఛేదమునకు సవరణ.

15. ప్రధాన చట్టపు, 250-ఏ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (2)లో "వైస్-ప్రెసిడెంట్" అను పదమునకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు" అను పదమును మరియు "వైస్-ఛైర్‌పర్సన్" అను పదమునకు బదులుగా "వైస్-ఛైర్‌పర్సన్లు" అను పదమును ఉంచవలెను.

260వ పరిచ్ఛేదమునకు సవరణ.

16. ప్రధాన చట్టపు, 260వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (6), దాని క్రింద గల వినాయింపులో "వైస్-ప్రెసిడెంట్" అను పదమునకు బదులుగా "వైస్-ప్రెసిడెంట్లు" అను పదమును మరియు "వైస్-ఛైర్‌పర్సన్" అను పదమునకు బదులుగా "వైస్-ఛైర్‌పర్సన్లు" అను పదమును ఉంచవలెను.

2021లోని 9వ అధ్యాదేశము యొక్క రద్దు మరియు వ్యావృత్తులు.

17. (1) ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) అధ్యాదేశము, 2021 ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

(2) ఆ విధంగా రద్దు చేయబడినప్పటికీ, సదరు అధ్యాదేశము క్రింద ఏదైనా చేసిన లేక ఏదేని చర్య తీసుకున్నప్పటికీ, ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నట్లుగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

రాష్ట్ర ప్రభుత్వం, గ్రామ పంచాయతీలలోని అన్ని వ్యవసాయ భూములు, గ్రామ స్థలాలు మరియు పట్టణ భూములను కూడా తిరిగి సర్వేచేయుటకు 21-12-2020వ తేదీన "వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం" అనే ప్రతిష్టాత్మక పథకాన్ని ప్రారంభించింది.

రైతులు/యజమానులకు చెందిన భూమికి పారదర్శక రీతిలో ఈ క్రింది వాటిని సమకూర్చుటకు "వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం" అను పథకమును ఉద్దేశించడం జరిగింది:

ఎ. భూ పార్శిల్ మ్యాప్

బి. భూ హక్కు కార్డు

సి. సరిహద్దు రాళ్ళు

డి. క్రొత్త డిజిటల్ రెవెన్యూ మరియు సర్వే రికార్డు

ఇ. సర్వే కొరకు ఏకీకృత సేవలు అందించుట.

ఎఫ్. గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషను మరియు రెవెన్యూ.

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం క్రిందకు, వ్యవసాయ భూమి, నివాస మరియు పట్టణ ప్రాంతాలన్నింటిలో మొత్తం 1.26 లక్షల చ.కి.మీల ప్రాంతాలను తీసుకురావడం జరిగింది. మొత్తం 17,460 గ్రామాలకు దీనిని వర్తింపచేయడం జరిగింది. (1వ దశలో 5,000, 2వ దశలో 6,500, 3వ దశలో 5,500). మొత్తం 47,861 నివాస ప్రాంతాలను దీని క్రిందకు తీసుకురావడం జరిగింది. పట్టణ స్థానిక సంస్థలలో 10 లక్షల బహిరంగ ప్లాట్లు, 40 లక్షల అసెస్మెంట్లు మరియు 1.5 కోట్ల జనాభాతో కూడి ఉన్న దాదాపు మొత్తం 3,345.93 చ.కి.మీల ప్రాంతాన్ని దీని క్రిందకు తీసుకురావడం జరిగింది. ఈ పథకం క్రిందకు 2.26 కోట్ల ఎకరాల విస్తీర్ణంలోని 90 లక్షల పట్టాదారులను తీసుకురావడం జరిగింది.

గ్రామీణ భారతావనికి ఒక ఏకీకృత ఆస్తి మాన్యత పరిష్కారాన్ని కల్పించే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం కూడా "స్వామిత్వ" అనే ఒక క్రొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం క్రింద పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, రాష్ట్ర రెవెన్యూ శాఖలు మరియు సర్వేఆఫ్ ఇండియా వారి సహకార యత్నాలతో డ్రోన్‌సర్వేయింగ్ పరిజ్ఞానాన్ని ఉపయోగించి అబాడి ప్రాంతాల సరిహద్దును నిర్ణయించడం జరుగుతుంది. (అబాడి ప్రాంతంలో, నివాస భూమి, అబాడికి ఆనుకొని ఉన్న నివాస ప్రాంతాలు మరియు గ్రామీణ ప్రాంతాలలోని వాడీలు/బస్తీలు చేరి ఉంటాయి).

"స్వామిత్వ" పథకం క్రింద యాజమాన్య ఆస్తి హక్కులను ప్రదత్తం చేయడానికిగాను రెవెన్యూ మ్యాప్‌లను తయారుచేయడానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ సహకారంతో సర్వే ఆఫ్ ఇండియాచే గ్రామీణ నివాస (అబాడి) ప్రాంతంను మ్యాప్ చేయడం జరుగుతుంది. ఈ మ్యాప్‌లు మరియు డేటా ఆధారంగా అబాడి ప్రాంతంలోని గ్రామీణ కుటుంబ యజమానులకు ఆస్తి కార్డులను జారీ

చేయడం జరుగుతుంది. ఇది గ్రామీణ ప్రాంతాలలోని కుటుంబాలకు చెందిన ఆస్తులను క్రమబద్ధీకరిస్తుంది. మరియు యాజమాన్య హక్కును ప్రదత్తం చేస్తుంది. మరియు ఆస్తి సంబంధిత వివాదాలను, న్యాయపరమైన కేసులను తగ్గిస్తుంది. ఇంటి పన్నులను వసూలుచేయుటకు మరియు ఆస్తి పన్నును నిర్ధారించుటకు ఇది వీలుకల్పిస్తుంది.

73వ రాజ్యాంగ సవరణ చట్టం, భారత రాజ్యాంగంలోని భాగము-IX కు గల 246వ అనుచ్ఛేదంను చొప్పించుట ద్వారా భారతదేశంలోని పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగపరమైన స్థాయిని కల్పించింది. రాజ్యాంగపరమైన నిబంధనలకు అనుగుణంగా అన్ని రాష్ట్రాలు, పంచాయితీ చట్టాలను సవరించాలని రాజ్యాంగపరమైన సవరణ ద్వారా అన్ని రాష్ట్ర ప్రభుత్వములపై ఈ చట్టాన్ని అమలుచేయడం జరిగింది.

243-జీ అనుచ్ఛేదములోని ఖండము (బి) క్రింద పదకొండవ అనుసూచి జాబితాలోని విషయములకు సంబంధించిన వాటితో సహా వారికి అప్పగించదగునట్టి ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయ పథకముల అమలు.

ఆ ప్రకారంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1994వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టము, 1994ను తీసుకువచ్చింది. ఈ చట్టం, భారత రాజ్యాంగమునకు గల అనుసూచి-XIలో ఉన్నట్టి అవసరమైన అధికారములు మరియు కృత్యములతో పిఆర్ఐల మూడంచెల విధానమును అంటే, గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, మధ్యస్థ స్థాయిలో మండల పరిషత్ మరియు జిల్లాస్థాయిలో జిల్లా ప్రజా పరిషత్‌లను ఏర్పాటు చేయడానికి వీలు కల్పిస్తుంది. 29 విషయాంశాలకు సంబంధించిన ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయం కొరకు ప్రణాళికలను తయారుచేయుటకు మరియు వాటి అమలుకు పంచాయితీలు బాధ్యత వహిస్తాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం గ్రామీణ జనాభా 3.52 కోట్లుగా ఉంది. రాష్ట్రంలోని మొత్తం గ్రామీణ జనాభాలో 67.43 లక్షల మంది అనుసూచిత కులములు, 24.07 లక్షల మంది అనుసూచిత జనజాతులకు చెందివున్నారు. మరియు మొత్తం 2.77 కోట్ల గ్రామీణ ఓటర్లలో 1.33 కోట్లమంది ఓటర్లు వెనుకబడిన తరగతులకు చెందినవారై ఉన్నారు. (బిసిల ప్రాతినిధ్యం 48.13 శాతంగా ఉంది). రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల సామాజిక వర్గాలలో సుమారుగా 145 ఉపకులాలు ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం జనాభా దామాషాపై ఆధారపడి అనుసూచిత కులాలు మరియు అనుసూచిత జనజాతులకు రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. వెనుకబడిన తరగతులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏపిపిఆర్ చట్టం, 1994 క్రింద 34 శాతం రిజర్వేషన్లను కల్పించింది.

గ్రామీణ ప్రాంతాలలోని బలహీన వర్గాల సమస్యలకు జిల్లా ప్రజా పరిషత్‌ల సర్వసభ్య సమావేశాలలో మెరుగైన ప్రాతినిధ్యాన్ని కల్పించదానికి గాను వెనుకబడిన తరగతులు, అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు, మైనారిటీలు మరియు జిల్లాలో రిజిష్టరు చేయబడిన ఓటర్లుగా ఉన్నట్టి ఇతర కులముల సంక్షేమ కార్పొరేషన్ల ఛైర్‌పర్సన్‌లను జెడ్‌పిపిల సమావేశములకు శాశ్వత ఆహ్వానితులుగా చేయుట సముచితమని భావించడం జరిగింది. శాశ్వత ఆహ్వానితులుగా

కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌లు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా ప్రజా పరిషత్తుల దృష్టికి తీసుకురావచ్చును మరియు గ్రామీణ ప్రాంతాలలోని బలహీన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచుటకు తీసుకొనదగు సంక్షేమ పథకాలను కనుగొనవచ్చును.

అంతేకాకుండా, రాష్ట్రంలోని పంచాయతీ రాజ్ వ్యవస్థ పాలన మరియు సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మరియు జిల్లా ప్రజా పరిషత్‌లలో మరింత బాధ్యత మరియు జవాబుదారీతనాన్ని కలిగించడానికి గాను, ప్రస్తుతమున్న చట్టంలోని నిబంధనలకు తగిన విధంగా కొన్ని సవరణలను చేయుట ద్వారా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, 1994ను మరింత పటిష్టవంతం చేయాలని భావించడమైనది.

జెడ్‌పిపి ఛైర్‌పర్సన్ మరియు ప్రస్తుత వైస్-ఛైర్‌పర్సన్‌లకు కొన్ని ప్రత్యాయోజనము చేయబడిన మరియు శాసనబద్ధమైన కృత్యములను నిర్దిష్ట కాలపరిమితి పద్ధతిలో సమర్ధవంతంగా నిర్వర్తించుటకు సమయం లేకపోవచ్చును. ఛైర్‌పర్సన్ మరియు ప్రస్తుత వైస్-ఛైర్‌పర్సన్‌లకు అదనంగా మరొక వైస్-ఛైర్‌పర్సన్ పదవిని ఏర్పాటు చేసినచో, 73వ రాజ్యాంగ సవరణ క్రింద జిల్లా ప్రజా పరిషత్‌కు ప్రత్యాయోజనం చేయబడిన కృత్యముల నుండి కొన్ని కృత్యములను ఇద్దరు వైస్-ఛైర్‌పర్సన్‌లకు ప్రత్యాయోజనము చేయవచ్చును. మరియు జిల్లా ప్రజాపరిషత్ కూడా శాసనిక కృత్యములను సమర్థవంతంగా నిర్వహించవచ్చును.

జిల్లా ప్రజా పరిషత్‌ల ఛైర్‌పర్సన్ మరియు వైస్-ఛైర్‌పర్సన్‌లపై ప్రస్తుతమున్న పనిభారం దృష్ట్యా, 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం సంక్రమించిన కృత్యములను సమర్థవంతంగా పర్యవేక్షించడానికి మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, 1994 ప్రకారం శాసనపరమైన విధులను నిర్వర్తించుటకు కూడా జిల్లా ప్రజాపరిషత్‌లలో రెండవ వైస్-ఛైర్‌పర్సన్ పదవిని ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడమైనది.

తదనుసారముగా, పైన ప్రతిపాదించబడిన లక్ష్యాలను సాధించుటకుగాను ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము, 1994ను సవరించవలెనని ప్రభుత్వము నిర్ణయము తీసుకొన్నది.

శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, అప్పట్లో సమావేశములో లేనందుననూ మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందుననూ, గవర్నరు ఆగస్టు 2, 2021న జారీచేసిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 9వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము) 2021, ఆగస్టు 3వ తేదీన (2021లోని 9వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము) ఆంధ్రప్రదేశ్ గెజెట్‌నందు ప్రచురించబడినది.

ఈ అధ్యాదేశము మాదిరిగా ఇప్పుడు ప్రభుత్వము మండల ప్రజా పరిషత్‌కు అదనంగా మరొక వైస్-ప్రెసిడెంట్ పదవిని ఏర్పాటు చేయాలని వాంఛిస్తున్నది. ప్రెసిడెంట్, ఎమ్‌పిపి మరియు ప్రస్తుత వైస్-ప్రెసిడెంట్‌లకు ప్రత్యాయోజనము చేయబడిన మరియు కొన్ని శాసనబద్ధమైన కృత్యములను నిర్దిష్ట కాలపరిమితి పద్ధతిలో సమర్ధవంతంగా నిర్వర్తించుటకు సమయం లేకపోవచ్చును. ప్రెసిడెంట్ మరియు ప్రస్తుత వైస్-ప్రెసిడెంట్‌లకు అదనంగా మరొక వైస్-ప్రెసిడెంట్

పదవిని ఏర్పాటుచేసినచో, 73వ రాజ్యాంగ సవరణ క్రింద మండల ప్రజా పరిషత్‌కు ప్రత్యాయోజనము చేయబడిన కృత్యముల నుండి కొన్ని కృత్యములను ఇద్దరు వైస్-ప్రెసిడెంట్‌లకు ప్రత్యాయోజనము చేయవచ్చును. మరియు మండల ప్రజాపరిషత్ కూడా శాసనిక కృత్యములను సమర్థవంతంగా నిర్వహించగలదు.

తదనుసారంగా, పై లక్ష్యమును సాధించుటకుగాను 2021లోని 9వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టబడిన బిల్లునందు ఇప్పుడు ప్రభుత్వము కొన్ని మార్పులను చేయుటకు నిర్ణయించింది.

ఈ బిల్లు, మార్పులతో కూడిన సదరు అధ్యాదేశము స్థానే పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశించబడినది.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి,
గనులు మరియు భూగర్భశాఖ మంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి,
గనులు మరియు భూగర్భశాఖ మంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.